బోరుగడ్డ అనిల్‌కు రిమాండ్ పొడిగింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి సానుభూతి పరుడు బోరుగడ్డ అనిల్‌కు రిమాండ్ పొడిగిస్తూ పల్నాడు జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం గాయత్రి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్‌లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినట్లు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో బోరుగడ్డను మార్చి 24న నరసరావుపేట కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బోరుగడ్డను పోలీసులు పటిష్టమైన బందోబస్తు మధ్య సోమవారం పల్నాడు జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టులో రిమాండ్ పొడిగింపు నిమిత్తం హాజరు పరచగా వచ్చే నెల తొమ్మిది వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అమరావతి అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

- ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలి
- విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 స్టార్టప్ ఎక్స్‌పో'లో సిఎం చంద్రబాబు నాయుడు
- క్యాంపస్‌లో పలు భవనాల ప్రారంభం

విట్ వర్సిటీలో విద్యార్థులు తయారు చేసిన డ్రోన్లు, సాంకేతిక పరికరాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-తుళ్లూరు (గుంటూరు జిల్లా)

అమరావతి అభివృద్ధిని ఇక ఎవ్వరూ ఆపలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. రాజధాని అమరావతిలోని ఐనవోలు గ్రామంలోని విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 – స్టార్టప్ ఎక్స్ పో'కు చంద్రబాబు హాజరయ్యారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని పనులను పున:ప్రారంభించబోతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని వివరించారు. సిలికాన్ వాలీలో కంపెనీల సిఇఓలు అందరూ తెలుగువారు, భారతీయులేనని తెలిపారు.

నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారన్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారని తెలిపారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయి, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థలను బలోపేతం చేస్తుండడం మనకు గర్వకారణమని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్టణం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని, విశాఖకు త్వరలో మెట్రో రైలు సదుపాయం వస్తుందని తెలిపారు.

విట్ విద్యార్థుల ప్రశ్నలు- సిఎం సమాధానాలు

అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటి, ఎఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. ఎన్‌టిఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని, ఆ మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని దిశానిర్దేశం చేశారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని, రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుందని తెలిపారు. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆకివీడు మండలం అయిభీమవరంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సిపిఎం బైక్ ర్యాలీ బృందం

కూల్చిన చోటనే ఇళ్లు నిర్మించాలి

- రెండో రోజు కొనసాగిన బైక్ యాత్రలో సిపిఎం నేతల డిమాండ్

ప్రజాశక్తి - కాళ్ల (పశ్చిమగోదావరి జిల్లా)

ఉండి నియోజకవర్గంలోని పేదల ఇళ్లను తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ యాత్ర సోమవారం రెండో రోజు సాగింది.కాళ్ల మండలంలోని వేంపాడు, బొండాడ, కాళ్ల, జువ్వలపాలెం, ఆకివీడు మండలంలోని అయిభీమవరం, దుంపగడప, ధర్మాపుర అగ్రహారం, సిద్ధాపురం, కాలింగగూడెం, కోళ్లపర్రు, గుమ్ములూరు, తరటావ గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే పేదల ఇళ్లు కూల్చడం కాదని, కూల్చేముందు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందని తెలిపారు. కాలుష్యానికి కారణం ఏంటి అని తెలుసుకుని, దాని నివారణా చర్యలు చేపట్టకుండా పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. బొండాడ గ్రామంలో రోడ్డు పక్కన పేదల ఇళ్లను తొలగించడం చూస్తే పక్షపాత వైఖరి కనబడుతోందన్నారు. రఘురామకృష్ణరాజు అభివృద్ధి పేదలకు నష్టం.. పెద్దలకు లాభం చేకూర్చేలా ఉందని వివరించారు. ఇప్పటికైనా పేదల ఇళ్లకు రక్షణ కల్పించాలని, టిడిపి కూటమి ప్రభుత్వం ఇస్తామన్న మూడు సెంట్ల స్థలాన్ని ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలని, లేకుంటే పేదలకు సిపిఎం అండగా నిలిచి పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ యాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, దనికొండ శ్రీనివాస్, కె.తవిటినాయుడు, చీర్ల శేషు, బి.వి.వర్మ, చందక సూరిబాబు, ఎస్‌కె.వలీ, కిషోర్, తిరుమాని శ్రీనివాస్, గండికోట వెంకటేశ్వరరావు, తిరుమాని సుబ్బారావు, కొల్లాటి రాజు, పరిరక్షణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసి గిరిజన సంఘం
AADHIVASI GIRIJANA SANGHAM
(ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ అనుబంధం)
కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్న గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర

సాగు భూములకు పట్టాలివ్వాలని గిరిజనుల ధర్నా

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

సాగు చేస్తున్న భూములకు డి పట్టాలు, పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పార్వతీపురం కలెక్టరేట్ వద్ద గిరిజనులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ.. పార్వతీపురం రూరల్ మండలంలోని తాన్నవలస, తొక్కుడువలస గిరిజనులు సాగు చేస్తున్న భూములను సబ్ డివిజన్ చేసి పట్టాలు ఇవ్వాలని, సంఘంవలస పంచాయితీ సీతంపేట గిరిజనులకు ఇచ్చిన పోడు పట్టాలస్థానే "డి" పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పూర్తి స్థాయిలో పట్టాలు లేకపోవడంతో మైనింగ్, అభివృద్ధి పేరుతో పెద్ద ఎత్తున అదాని, అంబాని లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పజెబుతున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో నీరు లేక గెడ్డలు, చలమల నీరు తాగుతున్నారని, వాటి వల్ల గిరిజనులు జబ్బుల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాలకు మంచినీరు సరఫరా చేయాలని కోరారు. గిరిజన ప్రాంతంలో 30 ఏళ్ల క్రితం నిర్మించిన చెక్ డ్యాంలు పాడైపోయాయని, వాటిని వెంటనే పున:నిర్మించి, కొత్త చెక్ డ్యాంలు నిర్మించి గిరిజనులకు సాగు నీరు అందించాలని కోరారు. అనంతరం కలెక్టర్‌కు ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు కె రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు, జిల్లా నాయకులు పి.రాము, గిరిజనులు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికులకు బకాయి బిల్లులు చెల్లించాలి

బంగారుపాళ్యం (చిత్తూరు జిల్లా)

ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు అన్నారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తగ్గువారిపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఉపాధి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ చట్టంలోని పలు అంశాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని, ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు, పేదల కడుపు కొట్టేందుకు అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. ఉపాధి పని దినాలను 200 రోజులకు పెంచాలని, ఒకరోజు వేతనం రూ.600లు చెల్లించాలని, పని చేసిన 15 రోజులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో 0.2 శాతం వడ్డీతో చెల్లించాలన్నారు. ఉపాధి హక్కులను కాపాడాలని మే 20న జరగనున్న సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

మారిక గ్రామాన్ని అదానికి అప్పగించొద్దు

- తహశీల్దార్ కార్యాలయం వద్ద గ్రామస్తుల వంటావార్పు

ప్రజాశక్తి-వేపాడ (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా వేపాడ మండలంలోని మారిక కొండను అదాని పవర్ ప్లాంట్ కోసం అప్పగించే ప్రతిపాదనను ప్రభుతం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన మారిక గ్రామస్తులు సోమవారం ధర్నా చేశారు. తొలుత మండల కేంద్రంలోని గ్రామీణ బ్యాంకు నుంచి పోలీస్ స్టేషన్, ఎంపిడిఒ కార్యాలయం మీదుగా తహశీల్దార్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడే బైఠాయించి వంటావార్పు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ. గుజరాత్‌కు చెందిన అదాని ప్రయివేట్ కంపెనీకి గిరిజన భూములను అప్పగించే నిర్ణయాన్ని ఖండించారు. మారిక గ్రామంలోని భూములు, ఇళ్లు, బడిని, గుడిని వదులుకొనే ప్రసక్తే లేదని, ప్రాణమైనా ఇస్తాంగానీ గామాన్ని వదులుకునే ప్రసక్తే లేదని గ్రామస్తులు చెప్తున్నారని స్పష్టం చేశారు. గిరిజనులు నివసిస్తోన్న ప్రాంతాలను అదానికి కట్టబెట్టడం సరికాదన్నారు. మోడీ నిర్ణయానికి టిడిపి కూటమి ప్రభుత్వం వత్తాసు పలుకుతూ వారిని గ్రామం నుంచి ఖాళీ చేయించేందుకు నోటిఫికేషన్లు ఇవ్వడం గిరిజనుల జీవితాలను హరించడమేనని తెలిపారు. ఇక్కడ ప్రతిపాదించిన హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మారిక గ్రామాన్ని అదాని కంపెనీకి అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే గిరిజనులందరినీ ఏకం చేసి పోరాటం ఉధృతం చేస్తామని, అదాని కంపెనీని మారికలో కాలు పెట్టకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్, జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.అప్పారావు గ్రామ సర్పంచ్ పాటబోయిన పెంటమ్మ, గిరిజన సంఘం, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

సిఐడిలో హోంగార్డుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- మే 1 నుంచి 15 వరకు దరకాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ (సిఐడి) విభాగంలో 28 హోంగార్డుల పోస్టుల భర్తీకి సోమవారం సిఐడి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన మహిళా, పురుష అభ్యర్థుల నుంచి దరకాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 50 ఏళ్లు, విద్యార్హత ఇంటర్‌మీడియట్‌గా పేర్కొన్నారు. అభ్యర్థులు కచ్చితంగా కంప్యూటర్ పరిజ్ఞానం, డ్రైవింగ్ లైసెన్స్ (ఎల్‌ఎంవి/హెచ్‌ఎంవి కలిగి ఉండాలి. దరకాస్తులను మే ఒకటి నుంచి 15వ తేదీ వరకు స్వీకరిస్తారు. దరకాస్తులు https//apcid.gov.in అందుబాటులో ఉంటాయని ఎపి సిఐడి విభాగం పేర్కొంది. మరింత సమాచారం తెలుసుకోవాల్సిన వారు 9440700860 నెంబరుకు ఆఫీస్ పని వేళల్లో సంప్రదించాలని పేర్కొంది.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి,
విజయవాడ, ఏ.పి.-520001,
Email: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా **ఋణగ్రహీత(లు)/ సహపూచీదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు)** లకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించటమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఎలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావలసిన బకాయి మొత్తము, కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే** ఇ-వేలం" ద్వారా **ది.15-05-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది, **రిజర్వుధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఇ-వేలం తేది మరియు సమయం : 15-05-2025 ఉ॥12.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ లు

ఋణగ్రహీతలు/సహ-పూచీదారులు/తనఖాదారులు/హామీదారులు: 1.**శ్రీ కంచెర్ల గోపికృష్ణ(ఋణగ్రహీత), తండ్రి:** కె.నారాయణ, హౌస్ నెం.2-4-60/2, రెవిన్యూ కాలని, మహదేవపురం, కందుకూరు టౌన్ & మునిసిపాలిటి, ప్రకాశం జిల్లా-523105 2. **శ్రీ టి.కొండయ్య(హామీదారు), తండ్రి:** రాఘవులు, మోపాడు గ్రామం, కందుకూరు మండలం ప్రకాశం జిల్లా-523105.

బకాయి మొత్తం: ది.30-04-2021 నాటికి రూ.24,45,349.19 పై॥ (అక్షరాల ఇరవైనాలుగు లక్షల నలభైఐదు వేల మూడు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు పంతొమ్మిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు: ఆస్తి నెం.1: (ది.18-07-2017 నాటి విక్రయ దస్తావేజు నెం.3073/2017 ప్రకారం) ప్రకాశం జిల్లా-523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మునిసిపాలిటి, సర్వే నెం.282/2ఏ2, 282/2ఏ3, 282/2ఏ4, 282/2ఏ5 మరియు 282/2ఏ6 నందలి **శ్రీ కంచెర్ల గోపికృష్ణ, తండ్రి: కె.నారాయణకు** చెందిన 478.43 చ॥గ॥ల విస్తీర్ణముగల ప్లాట్ నెం.182(ఉత్తరం వైపు ప్లాట్)కు సంబంధించిన యావదాస్తి. **1వ ఐటమ్: విస్తీర్ణం:** 337.77 చ॥గ॥లు, **ఉత్తరం:** మేకల కొండయ్య & ఇతరుల యొక్క భూమి-67 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.182 స్థలం యొక్క దక్షిణంవైపు భాగము-61 అ॥లు, **తూర్పు:** 1వ ప్లాట్ లోని స్థలం, 2వ ప్లాట్ లోని స్థలం-47.6అ॥లు. **పడమర:** పేర్నమిట్ట చెంచయ్య యొక్క భూమి-47.6 అ॥లు. **2వ ఐటమ్: విస్తీర్ణం:** 140.66 చ॥గ॥లు, **ఉత్తరం:** మేకల కొండయ్య & ఇతరుల యొక్క భూమి-56.3 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.1లోని స్థలం-56.3 అ॥లు, **తూర్పు:** 24 అ॥ల మార్గము-23అ॥లు. **పడమర:** ప్లాట్ నెం.182లోని స్థలం-22 అ॥లు. **కో-ఆర్డినేట్స్: 15.235536,79.888499.**

ఆస్తి నెం.2: (ది.20-07-2017 నాటి విక్రయ దస్తావేజు నెం.3117/2017 ప్రకారం) ప్రకాశం జిల్లా-523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మునిసిపాలిటి, సర్వే నెం.282/2ఏ2, 282/2ఏ3, 282/2ఏ4, 282/2ఏ5 మరియు 282/2ఏ6 నందలి **శ్రీ కంచెర్ల గోపికృష్ణ, తండ్రి: కె.నారాయణకు** చెందిన 446.66 చ॥గ॥ల విస్తీర్ణముగల ప్లాట్ నెం.181కు సంబంధించిన యావదాస్తి. **ఉత్తరం:** ప్లాట్ నెం.182లోని స్థలం-48 అ॥లు, **దక్షిణం:** 30 అ॥ల మార్గము-32 అ॥లు, **తూర్పు:** ప్లాట్ నెం.4,5 &6 లోని స్థలం-100.6అ॥లు. **పడమర:** పేర్నమిట్ట చెంచయ్య యొక్క భూమి-100.6 అ॥లు. **కో-ఆర్డినేట్స్:15.234861,79.888338.**

ఆస్తి నెం.3: (ది.19-07-2017 నాటి విక్రయ దస్తావేజు నెం.3089/2017 ప్రకారం) ప్రకాశం జిల్లా-523105, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు టౌన్ & మునిసిపాలిటి, సర్వే నెం.282/2ఏ2, 282/2ఏ3, 282/2ఏ4, 282/2ఏ5 మరియు 282/2ఏ6 నందలి **శ్రీ కంచెర్ల గోపికృష్ణ, తండ్రి: కె.నారాయణకు** చెందిన 454.22 చ॥గ॥ల విస్తీర్ణముగల ప్లాట్ నెం.182(దక్షిణం వైపు) కు సంబంధించిన యావదాస్తి. **ఉత్తరం:** ప్లాట్ నెం.182లోని స్థలం ఉత్తరంవైపు భాగం-61 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.181లోని స్థలం-48 అ॥లు, **తూర్పు:** ప్లాట్ నెం.2&3 లోని స్థలం-75 అ॥లు. **పడమర:** పేర్నమిట్ట చెంచయ్య యొక్క భూమి-75 అ॥లు. **కో-ఆర్డినేట్స్:15.235282,79.888453.**

గమనిక: ఉత్తరం ప్లాట్ నెం.182 మరియు దక్షిణం ప్లాట్ నెం.182కు దారి ప్లాట్ నెం.181 నుండి కలదు. అన్ని ప్లాట్లు శ్రీ కంచెర్ల గోపికృష్ణకు చెందినవి.

రిజర్వు ధర: రూ.21,10,000/- ధరావత్తు: రూ.2,11,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.21,100/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ : www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం Mail ID : arb.vijayawada@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

ప్రదేశం : విజయవాడ,
తేది : 24-04-2025

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్,
1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3,
బంజారాహిల్స్, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.

ఫోన్: 040-23755686/040-23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి **2002 నాటి** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన **8(6)** అంశాలతో చదువుకొనేలా **2002 నాటి** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం **అమ్మకం ప్రకటన.**

రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **22.05.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా రణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

నెల్లూరు బ్రాంచ్ (ఫోన్: 98495 10933)

ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేరు & చిరునామా, స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: 1) మెస్సర్స్ సాయి గౌరీష్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ (ప్రతినిధిగా దాని భాగస్వాములు, ఎ) **శ్రీ గోనుగుంట ప్రసాద్, బి) శ్రీమతి సుజన గోనుకుంట, సి) శ్రీమతి మెట్ట ప్రవీణ, డి) శ్రీ మెట్ట సుధాకర్ రెడ్డి,** చిరునామా: ప్లాట్ నెం. 201, అద్య ప్రైడ్, శాంతి నగర్, ఫతేఖాన్‌పేట్, నెల్లూరు-524003, **(2) శ్రీ గోనుకుంట ప్రసాద్, తండ్రి శ్రీ వెంకట నరసయ్య, 3) శ్రీమతి సుజన గోనుకుంట, భర్త శ్రీ గోనుకుంట ప్రసాద్, 4) శ్రీమతి మెట్ట ప్రవీణ, భర్త శ్రీ సుధాకర్ రెడ్డి, 5) శ్రీ మెట్ట సుధాకర్ రెడ్డి, తండ్రి: శ్రీ శేషు రెడ్డి,** నెం. 2 మరియు 3 ల నివాసం: ప్లాట్ నెం. 303, గ్రీన్ హోమ్ అపార్ట్‌మెంట్, బ్యాంక్ కాలనీ, బి వి నగర్, నెల్లూరు-524003 మరియు నెం. 4 మరియు 5 ల నివాసం: కుక్కల గుంట, బుచ్చిరెడ్డి పాలెం, నెల్లూరు-542317. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 17.08.2022.** బకాయి మొత్తం: **1) PSOD ఖాతా నెం. 5357000600024601** క్రింద **రూ. 68,78,978.16 (రూపాయలు అరవై ఎనిమిది లక్షల** డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మరియు పైసలు పదహారు మాత్రమే) + 01.06.2023 నుండి తదుపరి వడ్డీ + ఖర్చుల క్రింద వర్తించును, **2) PSTL ఖాతా నెం. 5357001800043401** క్రింద **రూ. 12,27,548.54** (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఏడు వేల ఐదు వందల నలభై ఎనిమిది మరియు పైసలు యాభై నాలుగు మాత్రమే) + 01.06.2023 నుండి తదుపరి వడ్డీ + ఖర్చులు, **1 & 2** కలిపి మొత్తం **రూ. 81,06,526.70** (ఎనభై ఒక్క లక్షల ఆరు వేల ఐదు వందల ఇరవై ఆరు మరియు పైసలు డెబ్బై రూపాయలు మాత్రమే).

స్థిరాస్తులయొక్క వివరణ:

శ్రీ గోనుకుంట ప్రసాద్ & శ్రీమతి గోనుకుంట సుజన లకు చెంది ఉంది హరనందపురం, నెల్లూర్ బిట్-2 ఏరియా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూర్ సబ్ రిజిస్ట్రేషన్, ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ వద్ద సబ్ రిజిస్ట్రేషన్ నెల్లూరు, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా వద్ద డి.నెం. 16-3-1650 దగ్గర, సర్వే నెం. 1310, ప్లాట్ నెం. 28, కొలతలు 36 అంకణాలు లేదా 2592 చ॥అ॥లు లేదా 240.804 చ॥మీ॥లలోని భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 17, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 27 మరియు **దక్షిణం:** ప్లాట్ నెం. 29.
లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 14°26' 08.20" N & 79°59' 09.52" E

రిజర్వు ధర: రూ. 72,00,000.00 (రూపాయలు డెబ్బై రెండు లక్షలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 7,20,000.00 (రూపాయలు ఏడు లక్షల ఇరవై వేలు మాత్రమే)

(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద రుణగ్రహీత/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.

ఇ-వేలము **22.05.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 21.05.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: at www.auctionbazaar.com. సంప్రదించవలసిన మొబైల్ నెం.లు. 9603716999 (శ్రావణ్ జి), 9581498999 (హర్షిణి. ఎ), 8370969696 (బి. శివరామకృష్ణ), ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 25.04.2025,
ప్రదేశం: హైదరాబాద్,

సం/- అధీకృత అధికారి,
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U67100TZ2014PTC020363
కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. ఇమెయిల్: s.banerjee@omkaraarc.com, Tel.: 022-26544000
(ఇండియన్ రిసర్జన్ ఏఆర్‌సి ట్రస్ట్-3 యొక్క ట్రస్టీగా వ్యవహారిస్తున్నది)

(అనుబంధం-IV-A) (నిబంధన 9(1)తో చదవగల 8(6)ని చూడండి) **స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ వేలం కోసం బహిరంగ ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) నియమంతో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్యూర్డ్ క్రెడిటర్, రెలిగేర్ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తి, సెక్షన్ 13(2) కింద 15-06-2022 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసిందని, తద్వారా రుణగ్రహీత(లు)/ తనఖాదారులు/ హామీదారులు/ కార్పొరేట్ హామీదారులు అనగా **(1) ఉదత వెంకటేశ్వరరావు, తండ్రి లేట్ సుబ్బరావు,** వయస్సు సుమారు 58 సం॥లు, నివాసం : డోర్ నెం: 8-9-16, పేరల పంచాయితీ, 6వ వార్డు, బ్లాక్ నెం: 5 (ప్రస్తుతం వార్డ్ నెం: 8, బ్లాక్ నెం:19), పేరల గ్రామం ఎలక, రెడ్డియాపాలెం, శృంగారపేట, చీరాల మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523157. **అలాగే ఇక్కడ:** ఫ్లాట్ నెం.202, చంద్రోదయ రెసిడెన్సీ, డాక్టర్స్ కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణ-500035. **(2) మెస్సర్స్ మాస్టర్ వీవర్ ఎథ్నిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** (రద్దు చేయబడుతోంది) ప్రతినిధియైన దీని రిజల్యూషన్ ప్రొఫెషనల్, శ్రీ మలిరెడ్డి రమణ రెడ్డి, 4వ అంతస్తు, 403, నిర్మల్ టవర్, ద్వారకాపురి కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082 వారిని సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోపు **15-06-2022** నాటికి **రూ. 6,15,53,652/- (భారతీయ రూపాయలు ఆరు కోట్ల పదిహేను లక్షల యాభై మూడు వేల ఆరు వందల యాభై రెండు మాత్రమే)** మరియు వడ్డీని తిరిగి చెల్లించమని కోరడమైనది. రుణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారులు/ కార్పొరేట్ హామీదారులు 60 రోజుల్లోపు డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సిసి ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద సెక్షన్ 13(4) కింద నోటీసు జారీచేసి, 17-12-2022 నాటికి క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరిగా గతంలో రెలిగేర్ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ వారు మెసర్స్ మాస్టర్ వీవర్ ఎథ్నిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణాన్ని 05.11.2019 నాటికి ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ (IRAPL)కి కేటాయించింది. & ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ప్రైవేట్ లిమిటెడ్ 16.08.2024 నాటి సెక్యూరిటీ రసీదు కొనుగోలు ఒప్పందం ద్వారా అన్ని హక్కులు, టైటిల్, బాధ్యతలు మరియు బాధ్యతలను IRAPLకు అనుకూలంగా బదిలీ చేసింది, ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ట్రస్ట్ II యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తోంది, IRAPL ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ట్రస్ట్ 3 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తోంది, ఇప్పుడు అసైనర్ స్థానంలోకి అడుగుపెట్టింది మరియు బకాయిలను తిరిగి పొందేందుకు మరియు సెక్యూరిటీ అమలు చేయడానికి అధికారం ఇచ్చింది.

కాబట్టి ఇప్పుడు ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ట్రస్ట్ II యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న IRAPLయొక్క అధీకృత అధికారి బకాయిల రికవరీ కోసం క్రింద పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించాలని భావిస్తున్నారు. సర్ఫేసి చట్టంలోని సెక్షన్లు 13 (2) మరియు (4) నిబంధనల ప్రకారం హక్కులు మరియు అధికారాలను వినియోగించుకుని ఆస్తులను విక్రయించాలిబీ "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే", 'ఏది ఉన్నది ఉన్నట్లుగానే", మరియు "ఏది ఉందో అలాగే" మరియు "ఏది ఉంటే అది ఉంటుంది" అనే అంశాలపై సంబంధిత కాలమ్‌లో క్రింద చూపిన మొత్తాన్ని రికవరీ చేయడానికి 'IRAPL సెక్యూర్డ్ క్రెడిటర్‌గా సంబంధిత రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలనుండి) చెల్లించాలి. స్థిరాస్తుల వివరణ, రిజర్వ్ ధర మరియు ధరావత్తు (ఈఎండి) మరియు తెలిసిన రుణభారాల వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి:

ఆస్తి షెడ్యూల్:-ఏ. స్థిరాస్తుల వివరణ :ఐటం నెం.1: డోర్ నెం.8-19-16, పేరాల పంచాయితీ 6వ వార్డు, బ్లాక్ నెం.5, టీఎస్ వార్డ్ నెం.6, టీఎస్ నెం.5, పేరాల గ్రామం, ఎలాకా టీ.ఎస్ నెం.243/9, 245/7, పేరాల సర్వే నెం.283/9, 281/7లో విస్తీర్ణం 1034.25 చ.గ.లు, రెడ్డియపాలెం ప్రాంతం, ప్రస్తుత వార్డు నెం.19 మరియు ప్రస్తుత బ్లాక్ నెం.19, చీరాల మండలం, చీరాల మునిసిపాలిటీ, ప్రకాశం జిల్లా (పిఆర్ పత్రం నెం.4271/2004 మరియు పత్రం నెం.1907) మరియు 9 సంవత్సరాల పురాతన ఆర్‌సిసి బిల్డింగ్‌గ్రౌండ్ ఫ్లోర్‌లో 3465 చ.అ.లు మరియు మొదటి అంతస్తులో 3465 చ.అ.లు. డాక్యుమెంట్ నెం.4358/2015 ఆధారంగా మరియు సరిహద్దులు: **ఉత్తరం:** 114 చ.అ.ల కాంపౌండ్ వాల్ ఉన్న తులరి వెంకటేశ్వర్లుకు చెందిన స్థలం, **దక్షిణం:** 113 అ.ల కాంపౌండ్ వాల్ ఉన్న భూమి గమిడి లక్ష్మమ్మ కాంపౌండ్ వాల్‌ఉన్న స్థలం,**తూర్పు:** 81.03 చ.గ.ల ఉదత వెంకటేశ్వరరావుకు చెందిన స్థలం, **పడమర:** మున్సిపల్ రోడ్ 83 చ.గ.లు.

ఐటెం నెం. 2: డోర్ నెం.8-19-16, పేరాల పంచాయతీ 6వ వార్డు, బ్లాక్ నెం.5, టీఎస్ వార్డ్ నెం.6, టీఎస్ నెం.5, పేరాల గ్రామం, ఎలక టీఎస్. నెం. 243/9, 245/7, పేరాల సర్వే నెం.283/9, 281/7లోపి 1956.5 చ.గ.ల విస్తీర్ణపు స్థలం, రెడ్డియపాలెం ప్రాంతం, ప్రస్తుత వార్డు నెం.8, మరియు ప్రస్తుత బ్లాక్ నెం.19, చీరాల మండలం, చీరాల మునిసిపాలిటీ, ప్రకాశం జిల్లా (పిఆర్ పత్రం నెం.2356/1999 మరియు పత్రం నెం. 2357/1999) డాక్యుమెంట్ నెం.4358/2015 ఆధారంగా మరియు సరిహద్దులు: **ఉత్తరం:** కాంపౌండ్ వాల్‌తో తులరి వెంకటేశ్వర్లుకు చెందిన స్థలం, **దక్షిణం:** కాంపౌండ్ వాల్ తో గమిడి లక్ష్మమ్మకు చెందిన స్థలం-228.06అ.లు, **తూర్పు:** కుదేరు సరిహద్దుతో 75 అ.ల స్వంత కాంపౌండ్ వాల్ తో, **పడమర:** ఉదత వెంకటేశ్వరరావుకు చెందిన 79 చ.గ.ల స్థలం.

ఐటెం నెం.3: డోర్ నెం.8-19-16, పేరాల పంచాయతీ 6వ వార్డు (పాతది), బ్లాక్ నెం.5, పేరాల గ్రామం ఎలక టిఎస్ నెం.245/7లోని 775 చ.గ.లు, రెడ్డిపాలెం ప్రాంతం, ప్రస్తుత వార్డ్ నెం.8, శృంగరపేట, చీరాల మండలం, చీరాల మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా. పత్రం నెం.1906/1999 (పేరాల సర్వే నెం.283/9, 281/7) మరియు సరిహద్దులు: **ఉత్తరం:** స్వీయ-యాజమాన్యం: 15 అ.ల వెడల్పురోడ్డు-103అ.లు, **దక్షిణం:** గమిడి అంకమ్మకు చెందిన స్థలం 102 చ.గ.లు, **తూర్పు:** స్వీయ-యాజమాన్య స్థల 66.6 చ.గజాలు, **పడమర:** 69.03 చ.గ.ల ఉడతా శ్యామలా దేవికి చెందిన స్థలం.

దానిపై ఉన్న అన్ని భవనాలు మరియు పస్తుత మరియు భవిష్యత్తు రెండింటి నిర్మాణాలతో పాటుగా.

రిజర్వ్ ధర: రూ. 2,50,00,000/-, ఈఎండి: రూ. 25,00,000/-	**ఇ-వేలం తేదీ & సమయం: 20-05-2025 ఉ.11 నుండి మ.12 గంటల వరకు,**
తనిఖీచేయు తేదీ: 15-05-2025	**కనీస బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,50,000/-**
పాల్గొను లేఖ/ కెవిసి డాక్యుమెంట్/ఈఎండి రుజువుతో బిడ్‌ను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం: 19-05-2025	

వేలం ఓపిఐఎల్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. ఈఎండి (డిడి/ పే ఆర్డర్ ఒరిజినల్ లేదా ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్ ద్వారా చెల్లింపు)తో పాటు బిడ్ సమర్పించడానికి (ఆన్‌లైన్‌లో అలాగే హార్డ్ కాపీలో) చివరి తేదీ:**19-05-2025 సా.5:00 గంటలకు.** అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://omkaraarc.com/auction.php మరియు/లేదా https://www.bankeauctions.com/ లో అందించిన లింక్‌ను చూడండి. ఈఎంగిచేసిన ఆసక్తిగల బిడ్డర్లు మరియు లాగిన్ ఐడి& పాస్‌వర్డ్‌ను సృష్టించడంలో సహాయం అవసరం, డేటానుఅప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైనవి, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** టెలి హెల్ప్‌లైన్: +91-7291981 124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com, శ్రీ.భావిక్ పాండ్య maharashtra@c1india.com, 8866682937 వద్ద సంప్రదించవచ్చు మరియు ఏదైనా ఆస్తి సంబంధిత ప్రశ్న కోసం అధీకృత అధికారి **శ్రీ.శుభోదీప్ బెనర్జీ** (మొబైల్: 7558392736), మెయిల్: s.banerjee@ omkaraarc.com వారిని సంప్రదించండి. ఆసక్తిగల బిడ్డర్లు ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క సెక్షన్ 2ఏ కిందకట్టుబడి డిక్లరేషన్ ఇవ్వాలి, వివరణాత్మక సమాచారం కోసందయచేసి నిబంధనలు మరియు షరతులను చూడండి.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని 9(1) తో చదవగల రూల్ 8(6) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాలను అనుసరించి పై పేర్కొన్న రుణ ఖాతాకు సంబంధించి రుణగ్రహీత(ల)కు 15 (పదిహేను) రోజుల ఈ నోటీసు కూడా తప్పనిసరి నోటీసుగా ఉంటుంది. తదుపరి వడ్డీ మరియు ఖర్చులు& వ్యయాలతోసహా పై పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించుటచే వారి కోరితే ఆస్తుల విమోచనానికి సలహాతో పైన సూచించిన తేదీ మరియు సమయానికి వేలం/ అమ్మకం ద్వారా అమ్మకం నిర్వహించుటకు గురించిన సమాచారం ఇవ్వబడుతున్నది. చెల్లింపులు చేయుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద నిర్దేశించిన ఏదేని విధానాల ద్వారా అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ విచక్షణ మేరకు ఆస్తి విక్రయించబడును.

సం/-
అధీకృత అధికారి,
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(ఇండియా రిసర్జెన్స్ ఏఆర్‌సి ట్రస్ట్ 2 యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్న)

తేది: 29.04.2025
ప్రదేశం: ముంబయి

వెలువడినది


భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
24వ మహాసభ రాజకీయ తీర్మానం
2025 ఏప్రిల్ 2-6 తేదీలలో మదురై, తమిళనాడు లో జరిగిన అఖిల భారత మహాసభ ఆమోదించినది
ప్రచురణ : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ

24వ మహాసభ రాజకీయ తీర్మానం

2025 ఏప్రిల్ 2-6 తేదీలలో మదురై, తమిళనాడు లో జరిగిన అఖిల భారత మహాసభ ఆమోదించినది

రూ. 20/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్,
విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ,
గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ టర్బో మెషినరీ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తోట చంద్రకాంత్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు కోడ్ యొక్క సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే IBC, 2016 యొక్క సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన CP (IB) No. 285/95/HDB/2021 లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న **శ్రీ తోట చంద్రకాంత్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **24.04.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.

శ్రీ తోట చంద్రకాంత్ యొక్క రుణదాతలను **05.05.2025 న** లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్- 500033, తెలంగాణ వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.

రుణదాతల క్లైమ్‌ల సమర్పణకు చివరి **తేదీ: 05.05.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎల్రక్టానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్ర.సం.	**దివాలా తీసిన శ్రీ తోట చంద్రకాంత్ యొక్క వివరములు**	
1.	దివాలాదారు పేరు	**శ్రీ తోట చంద్రకాంత్**
2.	దివాలాదారు చిరునామా	తండ్రి టి. స్వరాయుడు, నివాసం: ప్లాట్ నెం. 296, రోడ్ నెం. 25, సిసిక ఛాంబర్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 ఇంకొక చిరునామా ఇం.నెం. 22, లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	24.04.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	05.05.2025 (పబ్లిక్ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్ట్ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కాశి శ్రీనివాస్** రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019-2020/12840
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4బి, ఫ్లాట్ నెం. 4బి, జైన్స్ భవాని రెసిడెన్సీ, స్ట్రీట్ నెం. 3, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-50007. ఇ-మెయిల్: Srinivaskashyap111080@gmai.com
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.turbomachinery@gmail.com

గమనిక: రుజువుతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టాలలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కాశి శ్రీనివాస్
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019-2020/12840
AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

తేది: 29.04.2025
ప్రదేశం: హైదరాబాద్